క్లుప్తంగా

బాలలను పనిలో పెడితే కఠిన చర్యలు



చిలకపాలెంలో చైల్డ్ లేబర్ గుర్తింపు డ్రైవ్‌లో పాల్గొన్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: బాలలను పనిలో పెడితే చట్టపరంగా చర్యలు తప్పవని లేబర్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల, చిలకపాలెం, కుశాలపురం ప్రాంతాల్లో షాపులు, హోటళ్లు, ఇతర వాణిజ్య, వ్యాపార యూనిట్లను సోమవారం తనిఖీ చేశారు. కార్మిక, చైల్డ్‌లైన్, ఐసీపీఎస్, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ డ్రైవ్‌ను నిర్వహించారు. బాలలను పనిలో పెట్టుకున్న యాజమానులపై, పనికి పంపిస్తున్న తల్లిదండ్రులపై చట్టం మేరకు కేసులు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ డ్రైవ్‌లో చైల్డ్‌లైన్ అధికారి పి.వి.అప్పలనాయుడు, ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఐసీపీఎస్ సిబ్బంది శ్రీనివాస్, గీత, తేజ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రమణమూర్తినాయుడు

ఎచ్చెర్ల క్యాంపస్: ఇంజినీరింగ్ విద్యార్థులు రిలీవ్ నాటికి మెరుగైన ప్లేస్‌మెంట్, ప్యాకేజ్ లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తినాయుడు అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్‌లో మొదటి ఏడాది క్లాస్ వర్కు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విద్యాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కరిక్యులం నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు మొదటి ఏడాది నుంచి సాంకేతిక అంశాలు, విషయ పరిజ్ఞానం, పారిశ్రామిక అవసరాలు, అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై దృష్టి పెట్టాలన్నారు. మిగతా విద్యలో సిలబస్ కీలకం కాగా, ఇంజినీరింగ్‌లో మాత్రం ప్రస్తుత సాంకేతిక మార్పులు కీలకమని వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్ ఆధారంగా మంచి ప్యాకేజీలకు ఎంపికవుతున్నారని చెప్పారు. బెండి రఘుకార్తీక్, బుడుమూరు శ్రీరామ్మూర్తి, ఇప్పిలి జ్యోతి, బెండి లక్ష్మి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి సేవలు అభినందనీయం



శాంతినగర్ కాలనీలో మొక్కలు నాటుతున్న క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి సేవలు నిరుమానమని 361ఎ డిస్ట్రిక్ గవర్నర్ ఎన్‌వీబీఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సోమవారం ఆయన పర్యటించారు. శాంతినగర్ కాలనీలోని స్విమ్మింగ్ పూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం నరసన్నపేటకు చెందిన పది మంది అంధులకు నిత్యావసర సరుకులు, నగదు అందజేశారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు హారికా ప్రసాద్, వావిలపల్లి జగన్నాథంనాయుడు, క్లబ్ రీజనల్ చైర్‌పర్సన్ కరణం శోభారాణి, గవర్నర్–1 సూర్యప్రకాశరావు, మాజీ వైస్ చాన్సలర్ ఎస్ఆర్‌కె.రామకృష్ణారావు, ఆర్.రంగనాథం, చింతాడ కృష్ణమోహన్, తర్లాడ అప్పలనాయుడు, మణిశర్మ, ఎస్.లక్ష్మీపతి, కె.లక్ష్మీకాంత్, మజ్జి సుమన్, లక్ష్మణ్, నిహార్ నాయుడు, జి.ఎస్.టి.నాయుడు, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలే ప్రాణదాతలు



రక్తదాతను అభినందిస్తున్న నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని సప్రాన్ హోటల్ యజమాని మాధవి, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మిమిక్రీ శివ అన్నారు. స్థానిక 80 అడుగుల రోడ్డులోని ఓ హోటల్లో స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఏడు రోడ్ల కూడలి సమీపంలో నాగావళి పాత వంతెన వద్ద కారు ఢీకొనడంతో ఓ వ్యక్తి గాయపడ్డాడు. ఎస్ఐ సోమశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. గుజరాతీపేట తోటవీధికి చెందిన టంకాల నాగేంద్రకుమార్ ఆదివారం సాయంత్రం హయాతినగరం నుంచి ఏడు రోడ్ల కూడలి వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో నాగేంద్రకుమార్ కుడికాలు విరిగి తీవ్ర గాయమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



ఫారెస్ట్ ఆఫీస్ వద్ద నీటిలో ద్విచక్ర వాహనాలు



పాలకొండ రోడ్డులో ట్రెండ్స్ ఎదురుగా నిలిచిన వర్షపు నీరు

అరగంట వాన.. అడుగడుగునా హైరానా!



ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు

కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా మారింది శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ పరిస్థితి. గతంలో వర్షం పడితే కాలువల్లో చక్కగా నీరు వెళ్లిపోయి ఒకటి రెండు చోట్ల మాత్రమే కొద్దిగా రోడ్డుపైకి మురుగునీరు వచ్చేది. అయితే ఇటీవల పూడికలు తీశాక ఎక్కడికక్కడ వదిలేయడం, పలకలు సరిగా వేయకపోవడంతో వర్షపునీరు ఎక్కడికక్కడ రోడ్డుపై నిలిచిపోతోంది. సోమవారం మధ్యాహ్నం అరగంట సేపు కురిసిన వర్షానికి డే అండ్ నైట్ పరిసర ప్రాంతాలు అష్టదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించి వాహనచోదకులు నరకయాతన అనుభవించారు.

– శ్రీకాకుళం (పీఎన్ కాలనీ)



పాత దేఅండ్ నైట్ వద్ద నీటిలో నిలిచిన వాహనాలు



రైతుబజారు కూడలి వద్ద వర్షపు నీరు

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పతకాల పంట



పతకాలు సాధించిన క్రీడాకారులతో కె.భాస్కర్, కోచ్ మేనేజర్లు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. ఈ నెల 2 నుంచి 4 వరకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఏపీ రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో పది పతకాలతో సత్తాచాటారు. సబ్ జూనియర్ బాలుర 21 కేజీల విభాగంలో పెద్దిన గగన్ రజత పతకం, 27 కేజీల విభాగంలో కారే సాక్షాత్ కాంస్య పతకం, బాలికల 16 కేజీల విభాగంలో శిమ్మ జోషిత రజతం, 18 కేజీల భాగంలో ఆరంగి లహరి కాంస్యం, 20 కేజీల భాగంలో దువ్వు త్రివేణి కాంస్యం, 35 కేజీల విభాగంలో గొండు మోక్షాన్విత కాంస్య పతకాలను సాధించారు. క్యాడిట్ బాలురు విభాగంలో 32 కేజీల విభాగంలో దువ్వు లీలా మాధవ్ రజతం, 37 కేజీల భాగంలో కారి మోక్షిత్ స్వర్ణం, 41 కేజీల విభాగంలో పల్లి సాయికృష్ణ రజతం, బాలికల 29 కేజీల విభాగంలో పెద్దిన యశితా స్వర్ణం సాధించింది. బంగారు పతకాలు సాధించిన కారి మోక్షిత్, పెద్దిన యశిత జాతీయ పోటీలకు ఎంపికైనట్టు తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ కొమర భాస్కరరావు పేర్కొన్నారు. జిల్లా క్రీడాకారుల బృందానికి కోచ్, మేనేజర్లుగా ధనుంజయరావు, నీరజ వ్యవహరించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు అభినందనలు



నవీన్‌కుమార్, హరిసింహాద్రిలను అభినందిస్తున్న సాఫ్ట్‌బాల్ జిల్లా సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం రూరల్ మండలం ఇప్పిలి జెడ్పీహెచ్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న దుమ్ము నవీన్‌కుమార్(కుందువానిపేట), రాయితి హరిసింహాద్రి(కుందువానిపేట) చదువుతో పాటు ఆటల్లోనూ అదరగొడుతున్నారు. ఏటీఎల్ మారథాన్ సైన్స్ పోటీల్లో 'సిలైన్ అలారాం' పేరిట తయారుచేసిన సరికొత్త ప్రాజెక్ట్ జాతీయస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రసంశలు అందుకుంటున్న వీరిద్దరూ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు కావడం విశేషం. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 4న జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక పోటీల్లో అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నారు. వీరితో పాటు పీడీ మెట్ట తిరుపతిరావును జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కలిదిండి నరసింహరామరాజు, సిగిలిపల్లి లక్ష్మిదేవి, కన్వీనర్ కలిదిండి వెంకటరామరాజు, ఎం.వి.రమణ, బొడ్డేపల్లి సురేష్, ఆనంద్‌కిరణ్, తోటయ్య తదితరులు అభినందించారు.

భాషోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



డీఈఓకు వినతిపత్రం జిల్లాశాఖ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో భాషోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిసిని వసంతరావు, కూన రంగనాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం డీఈఓ డాక్టర్ ఎస్.తిరుమల చైతన్యకు వినతిపత్రం అందజేశారు.

పదోన్నతులు కల్పించాలని, డీఈఓ పూల్‌లో ఉన్న భాషా పండితులను ఉన్నతీకరణ చేయాలని, పని సర్దుబాటులో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:40 గా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ముఖ్య సలహాదారు రఘుపాత్రుని శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కుప్పన్నగారి శ్రీనివాసరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి గొడబ మేరీప్రసాద్, జిల్లా కార్యదర్శి గంగ్రెటి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీటీఏ కార్యవర్గం ఎన్నిక



డీఈఓకు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న నూతన కమిటీ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) నూతన జిల్లాశాఖ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు డీఈఓ డాక్టర్ తిరుమల చైతన్యను సోమవారం కలిశారు. నూతన కమిటీ పరిచయ–కోఆర్డినేషన్ సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. కాగా, బీటీఏ జిల్లా నూతన కార్యవర్గం తాజాగా ఎన్నికైంది. సంఘ జిల్లా అధ్యక్షుడిగా సీర రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా పడాల ప్రతాప్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా పిట్ట శ్యామ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కవిటి నూకరాజు, గౌరవ సలహాదారుగా సాకేటి వెంకట్, గౌరవ అధ్యక్షులుగా సవర నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బదారి లక్ష్మణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బంగారు షణ్ముఖరావు, జిల్లా ప్రచార కార్యదర్శిగా తండేల శ్రీను, మహిళా కార్యదర్శిగా మద్దెల రత్నం, జిల్లా ఉపాధ్యక్షుడిగా సవడాన తిరుపతి, ఓపీఎస్ సాధన కన్వీనర్ చీడి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శిగా మొయ్యి సత్యం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నగిరి మోహనరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పేకేటి రామారావు, బంగారి తాతారావు, రాష్ట్ర కార్యదర్శిగా కలిగాన ఆనంద్ ఎంపికయ్యారు.

సముద్ర తీరం పరిశీలన

రణస్థలం: పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి పరిశ్రమ వ్యర్థ జలాలు సముద్రంలో కలవకుండా నివారణ చర్యలు చేపడతానని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండలంలోని మెంటాడ పంచాయతీలోని దొనిపేట సముద్ర తీరాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్థానిక రసాయనిక పరిశ్రమల నుంచి వ్యర్థ జలాలు సముద్రంలో విడిచి పెట్టడం వల్ల మత్స్యవేటకు అవకాశం లేకుండా పోతుందన్నారు. పరిశ్రమ నుంచి సముద్రంలోనికి చేరుతున్న వ్యర్థ జలాలను ప్రత్యక్షంగా చూపించారు. మెంటాడ గ్రామం నుంచి బీచ్ వరకు సీసీ, గ్రావెల్ రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు పాల్గొన్నారు.

పొలంబడితో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం రూరల్: పొలంబడి ద్వారా ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించుకుని సేద్యం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సింగుపురంలో సోమవారం ఇండి గేప్ సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ ద్వారా 30 మంది రైతులకు 14 వారాల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీఏ శ్రీధర్, ఏడీఏ మోహన్, డీపీఎం రేవతి, వ్యవసాయాధికారి ఉషాకుమారి, సర్పంచ్ ఆదిత్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

రణస్థలం: వాతావరణ మార్పుల వల్ల సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రాణకోటిని కాపాడాలంటే ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని హరిత సొసైటీ వ్యవస్థాపకుడు ఆర్.హరిబాబు అన్నారు. పైడిభీమవరంలో ఉపాధ్యాయుడి పుట్టినరోజు సందర్భంగా షిర్డీ సాయి ఆలయ ప్రాంగణంలో సోమవారం కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకల్లో ఆడంబరాలకు వెళ్లకుండా పర్యావరణ పరిక్షణకు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో హరిత సొసైటీ కార్యదర్శి పి.తవిటినాయుడు, కార్యకర్తలు వై.లహరి, ఎం.వి.రత్నాకర్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కిరణ్‌కుమార్, నాయకులు

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని పాతకుంకాం సర్పంచ్ శెట్టికం వెంకటరమణమూర్తి తల్లి ఆదిలక్ష్మి ఇటీవల మృతిచెందారు. సర్పంచ్ కుటుంబ సభ్యులను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు పుచ్చల దామోదరరావు, ధనుంజయ, పడాల శ్రీను, గొర్లె ప్రభాకర్, దొండపాటి వాసు, కిల్లారి మధు, పెరుమళ్ల రమణ, కుప్పిలి వెంకటరమణ, పైడియ్య, తదితరులు ఉన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం



ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న సీతారాం

రణస్థలం: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. మండలంలోని పిసిని పంచాయతీలోని మాదిగపేటలో స్త్రీ శిశు, సంక్షేమ శాఖ సీడీపీఓ ఝాన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లోనూ, ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులతో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాల్లో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. చెడు వ్యసనాలతో జీవితాలు నాశనమవుతాయన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రణస్థలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు కలిగే సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా బాలల రక్షణ అధికారి రమణ, ఎంఈఓ బోనెల లావణ్య, సర్పంచ్ రెడ్డి విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బొంతు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఫిర్యాదు చేస్తున్న ఎంపీపీ చిరంజీవి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని కొత్తపేట, ముద్దాడ, పొన్నాడ, కొంగరాం, ధర్మవరం, బొంతలకోడూరు, భగీరథపురం గ్రామాల్లోని రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శ్రీకాకుళం పట్టణంలోని జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన మీ కోసం (పబ్లిక్ గ్రీవెన్స్ సెల్)లో సోమవారం పలు ఫిర్యాదులు అందజేశారు. నారాయణపురం ఆయకట్టు కింద సాగునీరు అందటం లేదన్నారు. పొన్నాడ పంచాయతీ వెంకన్నగారిపేట వద్ద ఉన్న ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేయాలని కోరారు. దుప్పలవలస రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 97/9, 10, 11లో ఆర్‌వీఎం మేరకు చెరువు ఉండగా.. పెయ్యల వానిపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తప్పుడు అనుమతులతో సివిల్ నిర్మాణాలు చేస్తున్నారని, ఆ స్థలంలో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ఎటువంటి అనుమతులు లేకుండా స్కూల్ నిర్మాణం కోసం చిలకపాలెంలోని నారాయణపురం నుంచి (సర్వే నంబర్ 15/2, 35లో) అక్రమంగా గ్రావెల్ తీసుకువచ్చి వినియోగిస్తున్నారన్నారు. భూ ఆక్రమణ, అక్రమ మైనింగ్‌లపై దర్యాప్తు చేయాలని విన్నవించారు. నారాయణపురంలో అధికార పార్టీ నాయకులు అక్రమ మైనింగ్ చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్తే రూ.3,400 అపరాధ రుసుంతో సరిపెట్టారన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, నాయకులు బెండు రామారావు, బొడ్డేపల్లి సుధాకర్, నేతింటి నీలం, అల్లు కన్నప్పడు, సూర్యనారాయణ, నక్క వైకుంఠం, భూషణం ఉన్నారు.

అరసవల్లిలో మౌలిక వసతులు కల్పిస్తాం



కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్, కమిషనర్ ఓబులేషు

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లిలో చాలా వీధుల్లో కాలువలు, రోడ్లు వంటి మౌలిక వసతులు లేవని గుర్తించామని, తక్షణమే సౌకర్యాల కల్పనపై దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేషుతో కలిసి సోమవారం అరసవల్లి వీధులను పరిశీలించారు. స్థానిక టీడీపీ ఇన్‌చార్జి ఉంగటి వెంకటరమణమూర్తి తదితరుల కోరిక మేరకు శ్మశాన వాటిక వద్ద లాకర్, బోర్లు, కొత్త షెడ్లు, కాజీపేట కాలనీలో రోడ్లు, కాలువల నిర్మాణాలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తెలుగు తాతబాబు, ఉంగటి పాపారావు, రాయిపల్లి అర్జున్, గొలివి దామోదరరావు, కునుకు గోవింద్, సీర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జే.ఆర్.పురంలో నిత్యాన్నదానం



భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం: డొక్కా సీతమ్మ జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని గ్రామాల్లో అన్నదానం చేసేందుకు ముందుకు రావాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో జే.ఆర్.పురంలో జనసేన నాయకుడు గొర్లె సూర్యనారాయణ నడుపుతున్న డొక్క సీతమ్మ నిత్య అన్నదానంలో సోమవారం పాల్గొన్నారు. పేదలకు 250 రోజులుగా నిత్య అన్నదానం పెట్టడంతో సూర్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు. కుటమి నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



శ్రీకాకుళం అర్బన్ మహాలక్ష్మీనగర్ కాలనీ కేంద్రంలో పోషక పదార్థాలు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: తల్లిపాలే బిడ్డకు బలవర్ధక ఆహారమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బలగ సెక్టార్ భావాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నాలుగో వార్డు ఇన్‌చార్జ్ రెడ్డి సూర్యనారాయణ, రెడ్డి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు పోషకాహార పదార్థాలు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ సీడీపీఓ శోభారాణి, టీడీపీ నాయకులు చిట్టి నాగభూషణం, తంగి నర్సింగరావు, రెడ్డి ఆమని, సాదు కోటి, సాద్ పరమేశు, కోలా చిరంజీవి, సాదు అజయ్, తంగి గణేష్, రావాడ పురుషొత్తం, కెవిఎస్ నాయుడు, మురళి, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: కృష్ణాపార్కు సెక్టార్ పరిధిలోని కానుకుర్తివారివీధి 1, 2, నానుబాలువీధి 1, 2, వాడవీధి, పుణ్యపు వీధి 1, 2 రాచకట్లవీధి, సున్నపు వీధి, జబ్బా వీధి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ర్యాలీ అనంతరం పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కృష్ణా పార్క్ సెక్టార్ సూపరవైజర్ పి.సీతామహాలక్ష్మి, వార్డ్ ఇన్‌చార్జి విశ్వేశ్వరరావు, ఈపీ గోవిందరావు, నవీన్, సుంకర పవన్‌కుమార్, ఎం.ఎస్.కె.హిమబిందు, రత్నకుమారి, త్రివేణి, సుజాత, ఆశా పావని, అంగన్‌వాడీ కార్యకర్తలు పుష్పాలత, సాయి భవాని, సుభాషిణి, ఉమ, ధనలక్ష్మి, సంధ్యారాణి, పైడి రాజు, ఉమారాణి, సావిత్రి, కళావతి పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: మహాలక్ష్మినగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి సిరిపురం భాస్కరరావు, వార్డు ప్రతినిధులు హరి, సీహెచ్ అసిరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్యామల, రేణుక, ఉమెన్ ప్రొటెక్షన్ ప్రమీల, ఆశావర్కర్ కె.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: గుజరాతీపేట సెక్టార్ 32వ వార్డు హయాతినగరం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ శోభారాణి, వార్డు ఇన్‌చార్జి తోనంగి వెంకన్నయాదవ్, నాయకులు బూర బీన, కింతలి మన్మథరావు, లావేటి రమేష్, కురిటి అప్పారావు, పి.సూరిబాబు, అలబాన అప్పలరాజు, దుక్కరాజు, సూపర్‌వైజర్ కె.ఉమ, ఎంఎస్‌కె జ్యోత్స్న, కొర్నాన లక్ష్మి, కె.శ్యామలాదేవి, హిమబిందు, జి.రాజేశ్వరి, సీహెచ్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఎచ్చెర్ల మండంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం, ఎస్ఎస్ఆర్‌పురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఎస్ఎంపురం ప్రాజెక్టు ఐసీడీఎస్ పీఓ పాపినాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జి.సిగడాం మండలంలో..

జి.సిగడాం: మండలంలోని జగన్నాథవలస, వెంకయ్యపేట, జి.సిగడాం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. అవగాహన ర్యాలీలు చేపట్టారు. సూపర్‌వైజర్ తమ్మినేని లక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.